క్లుప్తంగా

సాక్షి పాత్రికేయులపై కేసులు ఎత్తివేయాలి



సీఐ సాయిప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు

తాడిపత్రిటౌన్: సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని తాడిపత్రి నియోజకవర్గ విలేకరులు నినదించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం విలేకరులు సీఐ సాయిప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సాక్షి పత్రిక సంపాదకుడు ధనుంజయరెడ్డి సహా ఆరుగురు విలేకరులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ ఘటన ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేదే అని వారు నినదించారు. కార్యక్రమంలో విలేకరులు మధుకుమార్, చంద్రమోహన్‌రెడ్డి, ఆరోగ్యం, చంద్రశేఖర్, సూర్యనారాయణ, దిలీప్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వీర హనుమాన్ విజయయాత్ర


గుంతకల్లులో ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్/తాడిపత్రిటౌన్/పామిడి: హనుమాన్ జయంతి సందర్భంగా వీహెచ్‌పీ–భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం గుంతకల్లు పట్టణంలో శ్రీవీర హనుమాన్ విజయయాత్ర(బైక్‌ర్యాలీ) ఘనంగా జరిగింది. వ్యాపారవేత్త సత్రసాల జగదీష్, వీహెచ్‌పీ ప్రాంత సేవాప్రముఖ్ డాక్టర్ రామ్మూర్తి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కోకన్వీనర్ రవి, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మాణిక్‌చంద్ కార్వా, రఘురామ్, భజరంగ్‌దళ్ సంయోజక్ సంజీవరెడ్డి, గోరక్ష ప్రముఖ్ రంగస్వామి, సేవికా సమితి సౌజన్య, పద్మ, కవిత, పరిమళాచారి, ఆర్‌ఎస్‌ఎస్ బ్రహ్మయ్య, చింతామునిస్వామి, ఆనంద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. తాడిపత్రిలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హిందూ ఐక్యత ర్యాలీ పేరుతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అలాగే పామిడి పట్టణంలోని దత్త పాదుకా క్షేత్రంలో హనుమాన్ జయంతి నిర్వహించారు.

రక్తదానంపై అపోహలు వీడాలి


రక్తదానం చేస్తున్న డీఆర్ఎం సీఎస్ గుప్తా

గుంతకల్లు: అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక రైల్వే ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఆర్ఎంతోపాటు ఆయన సతీమణి మమతగుప్తా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. రైల్వే ఉద్యోగులు, ఆర్పీఎఫ్‌లు దాదాపు 84 మంది రక్తదానం చేసినట్లు రెడ్‌క్రాస్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠోత్సవాలు


ఆలయంలో పూజలు చేస్తున్న జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

గుత్తి రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన హోబిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కలశ, విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా నిర్వహించారు. శనివారం వేకువజాము నుంచి ఆలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక హోమాది కార్యక్రమాలు చేపట్టారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించి స్వామి కల్యాణం ఘనంగా జరిపించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, మునిసిపల్ చైర్ పర్సన్ వన్నూరుబీ, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, గంగరాజుయాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురుప్రసాద్‌యాదవ్, రాముయాదవ్, సుధాకర్, సురేష్, గోవర్ధన్‌రెడ్డి, సీవీ.రంగారెడ్డి, నాగిరెడ్డి, తోళ్లషాపు హరి, పవన్, కౌన్సిలర్లు ఫరూక్, వరదరాజులు పాల్గొన్నారు.

సారా విక్రయిస్తే చర్యలు

బుక్కరాయసముద్రం: నిబంధనలకు విరుద్ధంగా నాటు సారావిక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ నాగ సునీత రాణి హెచ్చరించారు. శింగనమల మండలంలోని నాగులగుడ్డం తండాలో నాటుసారా స్థావరాలపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా నాలుగు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 104 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

- చిన్నపాటి వర్షానికే తడిసి ముద్దవుతున్న ఆస్పత్రి బిల్డింగ్...
- లీకేజీ నీటితో పాడైన రికార్డులు..
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది


వర్షపునీటి లీకేజీల కారణంగా దెబ్బతిన్న పైకప్పు


శిథిలావస్థకు చేరిన నాగసముద్రం పశువైద్యశాల

గుంతకల్లు రూరల్: మండలంలోని నాగసముద్రం పశువైద్యశాల శిథిలావస్థకు చేరి ప్రమాదపుటంచుల్లో నిలిచి ఉంది. బిల్డింగ్ పూర్తిగా దెబ్బతిని, లీకేజీల కారణంగా చిన్నపాటి వర్షానికే ఆసుపత్రి లోపలి భాగం తడిచి పోతుండటంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియక భయంతో బిక్కుబిక్కుమంటూ సిబ్బంది కాలం వెల్లదీస్తున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నాగసముద్రంలో 70 సంవత్సరాల క్రితం వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. యూనిట్ ఏర్పాటుకు ప్రత్యేకంగా బిల్డింగ్ లేకపోవడంతో మారెమ్మ అమ్మవారి ఆలయ నిర్వహణలో భాగంగా ఉపయోగించుకుంటున్న రెండు గదుల ఇంటిలో యూనిట్‌ను ఏర్పాటు చేశారు. అప్పటికే బిల్డింగ్ పూర్తిగా దెబ్బతినడంతో వర్షం పడిన ప్రతిసారీ లీకేజీల కారణంగా లోపలి భాగంలో నీరు కారి లైవ్‌స్టాక్ యూనిట్‌కు సంబంధించిన రికార్డులు తడిచిపోయి పనికిరాకుండా పోయాయి. 2017లో లైవ్‌స్టాక్ యూనిట్‌ను వెటర్నరీ డిస్పెన్సరీగా అప్‌గ్రేడ్ చేసి.. అక్కడ వెటర్నరీ వైద్యుడి నియామకాన్ని కూడా చేపట్టారు. కానీ ఆస్పత్రి బిల్డింగ్ నిర్మాణం చేపట్టకపోవడంతో.. అదే ఇంట్లోనే ఆసుపత్రిని నిర్వహిస్తూ వస్తున్నారు.

ప్రతిపాదనలు పంపుతున్నా ఫలితం శూన్యం

గడచిన తొమ్మిది సంవత్సరాల్లో ఇక్కడ నలుగురు వెటర్నరీ వైద్యులు మారుతూ వచ్చారు. అలా వచ్చిన ప్రతి వైద్యుడూ ఆసుపత్రి బిల్డింగ్ పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరిస్తూ.. నూతన బిల్డింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతూనే వచ్చినా ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రిలో కనీసం బాత్‌రూం, మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడంతో వైద్యులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడుతూ కాలాన్ని నెట్టుకొస్తున్నారు. రోజురోజుకూ బిల్డింగ్ మరింత పాతది అవడం, వర్షం కారణంగా ఏర్పడే లీకేజీలు మరింత ఎక్కువవడంతో సిబ్బంది దినదిన గండంగా కాలాన్ని నెట్టుకొస్తున్నారు. ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో గడచిన నాలుగు రోజుల్లో రెండు సార్లు చిన్నపాటి వర్షం పడేసరికి బిల్డింగ్ పూర్తిగా కారడం మొదలుపెట్టింది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో తమ పరిస్థితి ఏమిటని సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వర్షాకాలంలోపు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని కోరుతున్నారు.


లీకేజీల కారణంగా తడిచిన రికార్డులు


ఉన్నతాధికారులు స్పందించాలి



బిల్డింగ్ పూర్తిగా పాతబడి శిథిలావస్థకు చేరడంతో చిన్నపాటి వర్షానికే మొత్తం కారుతోంది. దీంతో గతంలో నిర్వహిస్తున్న లైవ్‌స్టాక్ యూనిట్ రికార్డులు పాడయ్యాయి. ప్రస్తుత రికార్డులు అలా కాకూడదని ఒక బీరువాను కొనుగోలు చేసి అందులో భద్రపరిచాం. కానీ బిల్డింగ్ దెబ్బతిన్న పరిస్థితిని గమనిస్తే భారీ వర్షాలు పడితే ఏ సమయంలో కూలుతుందో తెలియదు. ఏటా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నా ఎవరూ స్పందించడం లేదు. – మహేష్, మండల వెటర్నరీ వైద్యుడు

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగంలో చోటు


వంశీయాదవ్


రంగారెడ్డి

గుంతకల్లు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కసాపురం వంశీయాదవ్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా వంశీయాదవ్ మాట్లాడుతూ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపిక చేసినందుకు సంతోషం ఉందన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గుత్తి: గుత్తి పట్టణానికి చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు సీవీ రంగారెడ్డి పంచాయతీ రాజ్ విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సీవీ రంగారెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

15 నుంచి కంది కొనుగోలు కేంద్రం మూసివేత

తాడిపత్రి రూరల్: కంది కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 15వ తేదీ నుంచి మూసివేయనున్నట్లు శనివారం యర్రగుంటపల్లి సింగిల్‌విండో సీఈఓ రాంనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

యాడికి: మండల కేంద్రానికి చెందిన గంజి శేఖర్ కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోవాలనుకుని శనివారం ఇంటి నుంచి వెళ్లాడు. ఆత్మహత్య చేసుకుంటానని వీడియో తీసి భార్యకు పంపాడు. అనంతరం సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసుకున్నాడు. అతడి భార్య పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. సీఐ ఈరన్న వెంటే స్పందించి రెండు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే టెక్నాలజీని వినియోగించారు. ఫిర్యాదు అందుకున్న గంటలోపే ఆచూకీ కనుగొని కౌన్సిలింగ్ అనంతరం శేఖర్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర రెడ్డి, పోలీసులు శివశంకర్, శ్రీనివాసులు, హోమ్‌గార్డులను సీఐ అభినందించారు.

మహాసభలను జయప్రదం చేయండి

యాడికి: తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో ఈ నెల 15, 16, 17న నిర్వహించే రైతు సంఘం జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని పాత పోలీస్టేషన్ సమీపంలో ఉన్న సీపీఐ మండల కార్యదర్శి స్వగృహంలో ఆ పార్టీ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్టికల్చర్ రైతులను ఆదుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా యాడికి కాలువ ద్వారా పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. యాడికి కాలువకు వీకే ఆదినారాయణరెడ్డి పేరు పెట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, ఓబిరెడ్డి, వడ్డే రాముడు, వెంకటయ్య, సూర్యనారాయణ,, గరిడి శివన్న, బండారు రాఘవ పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పోరాడదాం


గుంతకల్లులో మాట్లాడుతున్న ప్రభుత్వ ఖాజీ రజాక్‌పీక్ సాహెబ్


గుత్తిలో మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

గుంతకల్లుటౌన్: ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లింలంతా దశలవారీగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పట్టణ ప్రభుత్వ ఖాజీ సయ్యద్ రజాక్‌పీర్ సాహెబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఈద్గా మైదానంలో ముస్లిం మతపెద్దలు, మసీదు కమిటీల ప్రతినిధులు, మేధావులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకూ జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేపట్టనున్న ఉద్యమాల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని హక్కుల సాధనకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో పాత గుంతకల్లు అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మన్సూర్, ఇమామ్ కమిటీ కార్యదర్శి సీఎం.ఫిరోజ్, కెజిఎన్ కమిటీ అధ్యక్షుడు మాలిక్‌సాబ్, న్యాయవాదులు యూనస్, ఆరీఫ్, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ముస్లింల భారీ ర్యాలీ

గుత్తి: వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం ముస్లింలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రఫీ, సభ్యులు ఇస్మాయిల్, నజీర్ తదితరులు తెలిపారు. పట్టణంలోని ఇలాహి షాదీఖానాలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. స్థానిక షాదీ ఖానా వద్ద ఉదయం 9 గంటలకు నిరసన ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు బిల్లు వల్ల కలిగే నష్టాలను వివరిస్తామన్నారు. ముస్లింలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పామిడి: వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేసేంత వరకూ పోరాడతామని సీపీఐ సీనియర్ నాయకుడు కే రహీమ్ అన్నారు. శనివారం ఆయన పామిడిలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. పీఎం మోదీ, హోంమంత్రి అమిత్‌షా ముస్లీం మైనార్టీలను అణచివేత ధోరణిలో భాగంగానే రాజ్యాంగ విరుద్ధంగా లేనిపోని చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. ముస్లిం వ్యతిరేక చట్టాలను రద్దు పరచేవరకూ ముస్లింలను సంఘటిత పరచి దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోటా మసీదు ముస్లిం మైనార్టీ నాయకులు, ముతువలి బీకే రహీమ్, కార్యదర్శి సీ జాకీర్, మదీనా మసీదు ముతువలి దాదాపీర్, ఇమామ్‌లు, సాదిక్, ఇమామ్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం


గుంతకల్లులో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అధికారులు, దాతలు


దోనిముక్కలలో శివపార్వతులు, సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: పట్టణంలోని పురాతనమైన కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణాల నడుమ రాములోరి కళ్యాణం వీనులవిందుగా సాగింది. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు ఆలయం తరపున శేషవస్త్రాలు, జాకెట్‌పీస్‌లు, అక్షింతలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈఓ మఠం మల్లికార్జున, భక్తులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: మండలంలోని దోనిముక్కల గ్రామంలో శనివారం విరుపాక్షేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల, సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సంజీవమ్మ ఆధ్వర్యంలో శనివారం ఉదయాన్నే ఆలయంలో విరుపాక్షేశ్వర స్వామి, పంపాదేవి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు.


దోనిముక్కలలో రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు: మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలో పెన్నానది ఒడ్డున వెలసిన అశ్వత్థం క్షేత్రంలో శనివారం చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా యాడికి మండలానికి చెందిన గుండా నారాయణ స్వామి అనే భక్తుడు నారాయణస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈఓ సుబ్రమణ్యం, ప్రధాన అర్చకులు బాలసుబ్రమణ్యమణ్యశర్మ, సుధీర్ కుమార్ శర్మ, సునీల్ కుమార్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా


సాఫియా సిథిక్ (971), తాడిపత్రి


దేవరింటి అర్చన (985), పెద్దవడుగూరు


కె.రామ్‌చరణ్ (974), గుంతకల్లు


షినిగి బాషా (453), గుంతకల్లు


ఎం.షబనాజ్ (993), గుంతకల్లు


సాయికుమార్ (985), గుత్తి


భూమిక (455)


రోహిత్, (464), గుంతకల్లు

తాడిపత్రిటౌన్: ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాల్లో తాడిపత్రి విద్యార్థులు జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచినట్లు సాయి సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఏ. మెహెక్ సుల్తానా (ఎంపీసీ) 992 మార్కులతో జిల్లా ప్రథమస్థానంలో నిలించింది. అలాగే ఎం. సానియా (బైపీసీ) 988 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.సి.సాఫియా సిద్దిక్ (సీఈసీ)971 మార్కులు సాధించిందన్నారు. మెదటి సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో పి. వెంకటశ్రీనిధి, పి.సానియా, ఏ.ఆలియా, ఈ.ఉషశ్రీ. ఎం. మహమ్మద్ ఖైఫ్‌కు 465 మార్కులు సాధించారు. బైపీసీలో కె. హసిని 432 మార్కులు, సీఈసీలో సాహిదా 490 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ హర్షనాగ 448, సౌమ్య 441 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అరుందతి 932, రుక్సానా 922 మార్కులు సాధించారు.

- పెద్దపప్పూరు జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 39.58 శాతం, ద్వితీయ సంవత్సరంలో 57.14 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్ తెలిపారు.
- యాడికి కేజీబీవీలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 88శాతం, ద్వితీయ సంవత్సర విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారనిఎస్‌ఓ నిర్మల తెలిపారు.
- పెద్దవడుగూరు కేజీబీవీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 17 శాతం, ద్వితీయ సంవత్సరంలో 56శాతం ఉత్తర్ణత సాధించినట్లు ఎంఈఓ గురుప్రసాద్ తెలిపారు. చిత్రచేడు గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు కుమార్తె దేవరింటి అర్చన సీవీ రామన్ కాలేజ్‌లో ఇంటర్ చదివి, 1000 మార్కులకు 985 మార్కులు సాధించిందన్నారు.

శింగనమల: శింగనమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , కేజీబీవీలలో ఇంటర్ మీడియట్ ఫలితాల్లో 73 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 29 మందికి గాను 21 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌ఓ గీతారాణి తెలిపారు. ఎంపీసీలో బి.భూమిక 455 మార్కులు,, నక్షత్ర 427 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 22 మందికి గాను 8 మంది ఉత్తీర్ణత సాధించగా, యమునా కుమారి 877 మార్కులు, ఎస్.భవ్య 827 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీకి చెందిన పసూలూరు కీర్తన 884 మార్కులు సాధించి నిలిచారు. ప్రథమ సంవత్సరంలో పిన్నేపల్లి లిఖిత 370 మార్కులు సాధించారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ నాగవేణి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 35 మంది విద్యార్థులు 88 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. సాయి గీత 482 మార్కులు, రుచిత 477 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు 36 మంది పరీక్షలు రాయగా 33 మంది 92 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో గీత 952 మార్కులు , నాగమణి 946 మార్కులు సాధించారు.

యల్లనూరు: మండలంలోని కస్తూర్బా విద్యాయలంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 21 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ, సీఈసీ గ్రూపులో 21 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా ఇద్దరు పాసయ్యారు. అలాగే మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 16 మంది పరీక్షలు రాయగా నలుగురు పాసయ్యారు. రెండో సంవత్సరంలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8 మంది విద్యార్థులు పాసయ్యారు.

గార్లదిన్నె: మండల కేంద్రం గార్లదిన్నె ఏపీ మోడల్ స్కూల్,కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చాటారు. గార్లదిన్నె కస్తూరిబా బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో శిల్ప 472 మార్కులు, ఝాన్సీ 467 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ రెండో సంవత్సరంలో 29 మంది విద్యార్థులకు గానూ 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. వీరిలో సృజన 906 మార్కులు,మనీషా 901 మార్కులు సాధించారని ఎస్‌ఓ నాగసత్య తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో మొత్తం 85మంది విద్యార్థులు పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొత్తం 54 మంది పరీక్ష రాయగా 41 మంది ఉత్తీర్ణులై య్యారు.

పుట్లూరు: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల మొదటి సంవత్సరం పరీక్షలను 62 మంది రాయగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం పరీక్షలను 35 మంది రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి తెలిపారు. పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సంబంధించి ఎం. జనార్ధన్ 456 (ఎంపీసీ), ఎం.కళ్యాణి 427(బైపీసీ), ఎం.సింధు 467 (ఎంఈసీ), ఎస్.జ్యోష్ణ 449 (సీఈసీ) మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ

గుంతకల్లుటౌన్: ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కాలేజీలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకిండియర్(జనరల్, ఒకేషనల్)కు సంబంధించి 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 130 మంది పాసయ్యారు. వీరిలో నితీన్ కోమల్(929–వొకేషనల్)డి.సమీర(917–ఎంపీహెచ్ డబ్ల్యూ), మున్వర్ సుల్తానా(843–ఎంపీసీ), ఫాతిమా(816–బైపీసీ), నిర్మల(823–సీఈసీ) అత్యధిక మార్కులు సాధించారు. ఇక ఫస్టియర్(జనరల్, ఒకేషనల్)కు సంబంధించి 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 110 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ సాలాబాయి తెలిపారు. ఎస్ఎండీ.షఫీ(433–ఎంపీసీ), ఆలియా(423–ఎంపీసీ), తబస్సుమ్ అక్తారి (403– బైపీసీ), ఆయేషా సిద్ధిఖ(402–బైపీసీ), రషీదాబానూ(446–సీఈసీ) పాసైయ్యారు.

- ఇంటర్ ఫలితాల్లో శ్రీశంకరానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సెకిండియర్ ఫలితాల్లో రామ్‌చరణ్(974–ఎంపీసీ), మోనిత్(940–ఎంపీసీ), అతీఫ్‌అస్లామ్(940–బైపీసీ), సుమిత్ర(920–బైపీసీ) అధిక మార్కులు సాధించారు. ఇక ఫస్టియర్ ఫలితాల్లో షినిగి బాష(453–ఎంపీసీ), సానియా(378–బైపీసీ), సి.రామ్‌చరణ్(455–సీఈసీ), మంజుల(453–సీఈసీ) అధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వరప్రసాద్ తెలియజేశారు

సర్ సీవీ రామన్ విద్యార్థుల విజయకేతనం


ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న సర్‌సీవీ రామన్ కళాశాల చైర్మన్ బీవీ భాస్కర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణంలోని సర్ సీవీ రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో 470 గాను 466 మార్కులు సాధించి జిల్లా, తాడిపత్రి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారు. బైపీసీ గ్రూప్‌లో 440గాను 431 మార్కులు సాధించి తాడిపత్రి టౌన్ ద్వితీయస్థానం నిలిచింది. మొదటి సంత్సరం ఎంపీసీ గ్రూప్‌లో ఈ నిత్యశ్రీ 466 మార్కులు, ఎం. వేణు 464, వై.వరుణ్ 463, ఆర్.పవిత్ర 463.వి.మహాదేవి 462. బైపీసీ గ్రూప్‌లో కె.జీవన 431 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో పి. కులసుంబి 988, డి. అర్చన 985, సీ.నివీత 981. సి. వినోద్ 981 బైపీసీలో ఎ.కీర్తి 967 మార్కులు సాధించారని కరస్పాండెంట్ బీవీ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

శస్త్ర కాలేజీ విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో శస్త్ర జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. సెకిండియర్ ఫలితాల్లో ఎం.షబనాజ్ (993–బైపీసీ) అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించింది. అలాగే దాదాఖలందర్(987–ఎంపీసీ), అస్మా ఉమేరా(987–ఎంపీసీ), షబానా(987–బైపీసీ), భావన(986–బైపీసీ), జునైరా(970–ఎంఈసీ), సాదియా(968–సీఈసీ) అధిక మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో రోహిత్, చిన్మయి, లహరిలకు 464 మార్కులు వచ్చాయి. ఇర్ఫానా(431–ఫస్ట్ బైపీసీ), అనన్య(426–ఫస్ట్ బైపీసీ), రాణి(473–సీఈసీ)లో అత్యధిక మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్లు చంద్రశేఖర్, వెంకటరమణ తెలిపారు.

గుత్తి: ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఫస్టియర్ 176 మంది పరీక్షలు రాయగా 75 మంది పాసైయ్యారు. సెకిండియర్‌లో 135 మంది పరీక్షలు రాయగా 102 మంది పాసైయ్యారు. మోడల్ స్కూల్(కాలేజీ)లో ఫస్టియర్‌లో 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది పాసయ్యారు.

గ్రామీణ విద్యార్థి సత్తా

గుత్తి రూరల్: మండలంలోని కె.ఊబిచెర్ల గ్రామానికి చెందిన పైలా సాయికుమార్ యాదవ్ ఇంటర్ ఫలి తాలలో ప్రతిభ కనబరచి 985 మార్కులు సాధించాడు. గ్రామానికి చెందిన రైతు మధుయాదవ్ కుమారుడు కర్నూలులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో సత్తాచాటాడు. అదే విధంగా బేతాపల్లి గ్రామానికి చెందిన దేవేంద్ర, హరిణి దంపతుల కుమార్తె సుస్మిత అనే విద్యార్థి ఎంపీసీ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 మార్కులుకు గాను 458 మార్కులు సాధించింది.

పామిడి: పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పేద బైపీసీ విద్యార్థిని పీ సమర్నాజ్ సీనియర్ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. సీనియర్ బైపీసీలో 1000 మార్కులకు 980 మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ కళాశాలకు సంబంధించి జూనియర్ ఇంటర్‌లో 35 శాతం, సీనియర్ ఇంటర్ 67 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఏపీ మోడల్‌స్కూల్‌లో మొదటి సంవత్సరంలో 62 శాతం, రెండవ సంవత్సరంలో 73 శాతం ఉత్తీర్ణత పొందారు. అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికాలయంలో ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో 48 శాతం, ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు.